## బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

**హైదర్‌నగర్, మే 1(ఆంధ్రజ్యోతి):** హైదర్‌నగర్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు ఖదీర్, ఖలీమ్, భాయ్, ఆసిఫ్, బాబాఖలీం, షాజీర్, యాసిన్ అహ్మద్ గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కాంగ్రెస్ ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు పాల్గొన్నారు.

## మేధా దక్షిణామూర్తి విగ్రహం ప్రతిష్ఠ

**కేపీహెచ్‌బీకాలనీ, మే 1 (ఆంధ్రజ్యోతి):** జేఎన్‌టీయూ టూ హైటెక్‌సిటీ వెళ్లే రోడ్డులోని పోచమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో గురువారం మేధా దక్షిణామూర్తి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. విజయవర్మ, సౌమ్య దంపతుల సహకారంతో వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అంతకుముందు హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మేధా దక్షిణామూర్తిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు బీఎస్ఎన్ రాజు, ఊచ రాంబాబు, నూతి రాంబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



లవకుశుల ఉత్సవాలకు రావాలని కార్పొరేటర్‌ను ఆహ్వానిస్తున్న అయోధ్యా రామజన్మభూమి తీర్థ క్షేత్రం ప్రతినిధులు

## కార్పొరేటర్‌కు అయోధ్య ఆహ్వానం

**ఫతేనగర్, మే 1(ఆంధ్రజ్యోతి):** అయోధ్యలో జూన్ 1 నుంచి 10 వరకు నిర్వహించే వేడుకలకు రావాలని అయోధ్యా రామజన్మ భూమి తీర్థ క్షేత్రం ప్రతినిధులు కార్పొరేటర్ సతీశ్‌గౌడ్‌కు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. అయోధ్యా రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ మహత్ నృత్య గోపాల్ దాస్‌జీ మహారాజ్ జన్మదినోత్సవం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రామనామజపం, వేద పారాయణ, రక్షాబంధం, వాస్తురాక్షభన హోమం, సహస్రమోదక హోమం, గోపూజ, రాముల వారి శోభాయాత్ర, సీతారాముల కల్యాణోత్సవం, సరియూఘాట్ వద్ద మహాభిషేకం, మహాసామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమాలు ఉంటాయని ప్రతినిధులు కార్పొరేటర్‌కు వివరించారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, మే 1 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 15, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 40, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 75, క్యారెట్ 19, గోబిపువ్వు 23, దొండకాయ 23, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 21, క్యాప్సికం 55, ఆలుగడ్డ 27, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 75, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 18, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న రమేశ్, ప్రతాప్‌రెడ్డి

## ఘనంగా సాయిబాబా 17వ వార్షికోత్సవం

**కేపీహెచ్‌బీకాలనీ, మే 1 (ఆంధ్రజ్యోతి):** బాలాజీనగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్, పీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, తూము వేణు, మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి, గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, కృష్ణరాజ్‌పుత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబాను దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# మధుర ఫలం.. విషతుల్యం

- కెమికల్స్‌తో పండ్ల పక్వం
- తనిఖీలు లేక రెచ్చిపోతున్న వ్యాపారులు
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు



తోపుడు బండిపై అమ్మకానికి పెట్టిన మామిడి పండ్లు

**బాలానగర్, మే 1 (ఆంధ్రజ్యోతి):** ఎండాకాలం అనగానే గుర్తొచ్చేవి మామిడి పండ్లు. నోరూరించే మామిడి పండ్లను కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి చూపుతారు. అయితే కాయలు త్వరగా పండ్లు కావాలనే ఉద్దేశ్యంతో కొంతమంది వ్యాపారులు కెమికల్స్ ఉపయోగిస్తున్నారు. వ్యాపారుల మధ్య నెలకొన్న పోటీతో మదుర ఫలం విషతుల్యమవుతోంది. పండ్ల తోటల నుంచి పచ్చి మామిపండ్లను తక్కువ ధరల్లో కొనుగోలు చేసి వాటిని గోదాంలకు తరలించి రసాయన పదార్థాలను వినియోగించి మాగపెడుతున్నారు. కాయలు పక్వానికి రాగానే మార్కెట్‌లో అమ్ముతూ ప్రజల ప్రాణాలతో కొందరు వ్యాపారులు చెలగాటమాడుతున్నారు. అధికారులు తనిఖీలు చేపట్టకపోవడంతో వ్యాపారులు మరింత రెచ్చిపోతున్నారు. మామిడి పండ్లను తిన్న ప్రజలు అనారోగ్యంతో ఆస్పత్రుల బాట పడుతున్నారు.

### మార్కెట్‌లోకి మామిడి పండ్లు..

మార్కెట్‌లోకి మామిడి పండ్లు వచ్చేశాయి. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, జేఎన్‌టీయూ, బాలానగర్, ఫతేనగర్, ఓల్డుబోయినపల్లి, హైదర్‌నగర్, వివేకానంద నగర్, అల్లాపూర్, ఆల్విన్‌కాలనీ, తదితర ప్రాంతాల్లో వ్యాపారులు మామిడి పండ్లను విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో మామిడి పండ్లు రూ. 100 నుంచి రూ.200 వరకు ధర పలుకుతున్నాయి. రసాలు కిలో రూ.100 నుంచి రూ.150కి విక్రయిస్తున్నారు. మామిడి పండ్లను కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి చూపుతున్నారు.

### రసాయనలతో 24 గంటల్లోనే..



తియ్యని మామిడి పండ్ల వెనుక విషతుల్యం దాగి ఉంది. మామిడి కాయలను చెట్టు పైనే పక్వానికి వచ్చే వరకు ఉంచినట్లైతే సహజ సిద్ధమైన తీపిగా ఉంటాయి. కానీ వ్యాపారులు పక్వానికి రాకుండానే పచ్చి కాయలను తోట నుంచి గోదాంకు తీసుకువచ్చి కాల్షియం కార్బైడ్ ఇథలీన్‌లను వినియోగించి కాయలు 18 నుంచి 24 గంటల్లో పక్వానికి వచ్చే చేస్తున్నారు. మామిడి పండ్లు మాత్రమే కాకుండా అరటి, సపోట, బొప్పాయి వంటి పండ్లను కూడా రసాయనలతో మాగబెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### రెచ్చిపోతున్న వ్యాపారులు..

నగరంలో ప్రజారోగ్యాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. ఆహార భద్రతాధికారులు, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో మామిడి పండ్లనే కాకుండా ఇతర పండ్లను కూడా కృత్రిమ పద్ధతుల్లో మాగపెడుతున్నారు. దీనిపై పలువురు అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో వ్యాపారుల రెచ్చిపోతున్నారు. అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వ్యాపారులకు అవగాహన కల్పించి ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

### రసాయన పండ్లను తినొద్దు

కాల్షియం కార్బైడ్, ఇథలీన్ లాంటి నిషేధిత రసాయనాలతో కొందరు వ్యాపారులు పండ్లను మాగపెడుతున్నారు. అలాంటి పండ్లను తిన్న వారికి అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. వీటిని తిన్న వారికి నోటిలో మంట, కడుపునొప్పి, గొంతునొప్పి మొదలవుతుంది. డయేరియా సమస్యకు గురయ్యే ప్రమాదం ఉంది. **- డా. భానురేఖ, ఆయుర్వేద వైద్య నిపుణులు**

### మామిడి పండ్లను తినాలంటే భయంగా ఉంది

మామిడి పండంటే అందరికి ఇష్టమే. కానీ కొందరు వ్యాపారులు మామిడి పండ్లకు కెమికల్స్ కలుపుతున్నారు. దీంతో అవి తినాలంటేనే భయమైతుంది. తిని రోగాలు తెచ్చుకోవడం కంటే తినకుండా ఉండడం ఉత్తమమని భావించి తింటలేం. అధికారులు వెంటనే స్పందించి పండ్ల వ్యాపారులపై నిఘా పెంచాలి. **- కుసుమ రాజు, బాలానగర్**

### రసాయనాలతో మగ్గిన పండ్లు తింటే అనారోగ్య సమస్యలు..

రసాయన పదార్థాలతో మాగబెట్టిన పండ్లు తినడం వలన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని వైద్యులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కార్బయిడ్, ఇథలిన్ వంటి రసాయనాలతో మక్కించిన పండ్లను తినడం వల్ల అల్సర్, కాలేయం, గొంతు నొప్పి, రక్తహీనత, కిడ్నీ, నరాల సంబందిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు అంటున్నారు. మాగబెట్టిన పండ్లను కాకుండా సహజ సిద్ధమైన పండ్లను మాత్రమే తిని ఆరోగ్యంగా ఉండాలని వారు సూచిస్తున్నారు.



### మాగిన పండ్లను గుర్తించండిలా..

మామిడి, అరటి పండ్లను మాగపెట్టడానికి వ్యాపారులు ఎక్కువగా రసాయనాలు వినియోగిస్తున్నారు. కార్బయిడ్, ఇథలిన్‌తో మాగబెట్టిన పండ్లను గుర్తించడానికి నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.

- మాగబెట్టిన పండ్లు ఎక్కువ పసుపు వర్ణంలో ఉంటాయి. వీటిని తినేటప్పుడు నోట్లో కొంచెం మంట, కడుపులో నొప్పి, గొంతు నొప్పి మొదలవుతుంది.
- పండ్లను తిన్న తరువాత డయేరియా సమస్యకు గురైతే కాల్షియం కార్బైడ్, ఇథలీన్ వాడినట్లు గుర్తించాలి.
- సహజ సిద్ధంగా మాగిన పండ్లపై ఆకు పచ్చ మచ్చలు, పసుపు రంగు కనిపంచి కనిపించనట్లుగా ఉంటాయి. పండును కోసినప్పుడు లోప గుజ్జు ఎరుపు, పసుపురంగు కలిసినట్లు ఉంటుంది. ఈ పండ్లలో రసం ఎక్కువగా ఉంటుంది. ఇలా ఉంటే ఈ పండ్లు సహజసిద్ధమైనవి.



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు



మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ద్వారానికి వెండితొడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు

# కల్యాణం.. కమనీయం

- కల్యాణోత్సవానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీ హాజరు

**కేపీహెచ్‌బీకాలనీ, మే 1 (ఆంధ్రజ్యోతి):** శ్రీలాపార్క్‌ప్రైడ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీవార్ల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు కృష్ణారావు, గాంధీ, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వరరావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొండల్‌రావు, కాలనీ అధ్యక్షుడు అల్లూరి మురళీకృష్ణ అతిథులను సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మహాలక్ష్మి ఆలయానికి వెండి తొడుగు..

**కూకట్‌పల్లి, మే 1(ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి సీతారామాలయంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ద్వారానికి వెండి తొడుగు కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. దాతలు రాధాకృష్ణమూర్తి ఝాన్సీ దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పగడాల బాబురావు, మాజీ చైర్మన్ తులసీరావు, ఈవో అంజనేయులు, ప్రభాకర్‌గౌడ్, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు

- బోయినపల్లి డీఈ గోపాల్‌రావు

**ఓల్డుబోయినపల్లి, మే 1(ఆంధ్రజ్యోతి):** వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని బోయినపల్లి డీఈ గోపాల్‌రావు సూచించారు. మేడేను పురస్కరించుకుని డీఈ కార్యాలయ ఆవరణలో ఏడీఈ, ఏఈ ఇతర సిబ్బందితో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఈ గోపాల్‌రావు మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుడు పోన్ ద్వారా ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి వారి సమస్యను పరిష్కరించాలన్నారు. విద్యుత్ శాఖలోని కింది స్థాయి ఉద్యోగులు విధి నిర్వహణలో భద్రతా ప్రమాణాలు పాటించేలా అధికారులు వారిని పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ బకాయిల విషయంలో అశ్రద్ధ వహించకుండా వినియోగదారుల వద్ద నుంచి సకాలంలో బకాయిలు వసూలు చేసి సంస్థకు చెల్లించాలని ఆయన అధికారులను ఆదేశించారు.



డివిజన్‌లోని సిబ్బంది సమస్యలు వింటున్న డీఈ గోపాల్‌రావు

## ఉచిత వైద్య శిబిరం

**ఓల్డుబోయినపల్లి, మే 1(ఆంధ్రజ్యోతి):** ఓల్డుబోయినపల్లిలోని భవానీనగర్ వారబ్రహ్మం స్వామి ఆలయం వద్ద నందక అడ్వాన్స్ సర్జరీ ఆసుపత్రి వారి సౌజన్యంతో డా. ప్రవీణ్‌కుమార్, డా. దీపరేఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ ప్రారంభించారు. నెలలో ఒక సారి డివిజన్‌లో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తే పేదలకు ఎంతో మేలు జరుగుతుందని నిర్వాహకులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో శిబిరం ఆర్గనైజర్ భార్గవి మనీషాచారి, ఆలయ కమిటీ అధ్యక్షుడు రామలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

## సరిపడా నీటిని విడుదల చేయండి

**అల్లాపూర్, మే 1 (ఆంధ్రజ్యోతి):** అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసినగర్‌లో కొద్ది రోజులుగా నీరు సరిగ్గా సరఫరా కావటం లేదంటూ కాలనీ వాసులు వాపోతున్నారు. సరిపడా నీరు రాకపోవడంతో వాటర్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. ట్యాంకర్ తెప్పించుకునే స్తోమత తమకు లేదని, అధికారులు స్పందించి వెంటనే తులసినగర్‌లో సరిపడా నీటిని విడుదల చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



కార్పొరేటర్ సతీశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న భాస్కర్‌రెడ్డి, తదితరులు

## త్వరలో నాలా రిటర్నింగ్ వాల్ పనులు

- ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

**ఫతేనగర్, మే 1(ఆంధ్రజ్యోతి):** ఫతేనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయించుకుని త్వరలో పనులు పూర్తి చేస్తానని కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ ప్రజలకు హామీనిచ్చారు. డివిజన్ పరిధి దీనదయాల్‌నగర్‌లో రూ.40లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. దీనదయాల్‌నగర్ బస్తీ నీట మునగకుండా 4 అడుగుల ఎత్తుతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలిపారు. దీనదయాల్‌నగర్ బస్తీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి ప్రసాద్, మాజీ అధ్యక్షుడు సతీశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఈస్ట్‌సాయినగర్‌లోని రోడ్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

## త్వరలో ఈస్ట్‌సాయినగర్‌లో రోడ్ల నిర్మాణం

**హైదర్‌నగర్, మే 1(ఆంధ్రజ్యోతి):** ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఈస్ట్ సాయినగర్‌లో త్వరలోనే రోడ్లను నిర్మిస్తామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ ప్రజలకు హామీనిచ్చారు. గురువారం ఆయన కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రోడ్డు సమస్యను కార్పొరేటర్‌కు వివరించారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, సీసీరోడ్లు నిర్మించాల్సి ఉందని గుర్తు చేశారు. కాలనీలో ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట స్థానికులు రామకృష్ణాగౌడ్, నమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్‌అలీ, రాజారెడ్డి, తిరుపతిరెడ్డి ఉన్నారు.




## ప్లీజ్.. మ్యాన్ హోల్‌ను మూసివేయండి

వై జంక్షన్ సమీపంలోని ప్రశాంత్‌నగర్ బస్టాండ్ ఆవరణలో మ్యాన్‌హోల్ పగిలి పోయి ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారిని ఆనుకుని ఉండడంతో బైకులు అదుపు తప్పి మ్యాన్‌హోల్‌లో పడే అవకాశం ఉన్నదని, బస్సులు మలపాలంటే ఇబ్బందవుతుందని డ్రైవర్లు అంటున్నారు. అధికారులు స్పందించి వెంటనే మ్యాన్‌హోల్ సమస్యను పరిష్కరించాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. - బాలానగర్, మే1 (ఆంధ్రజ్యోతి)



కూకట్‌పల్లి: జీహెచ్ఎంసీ కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




బాలానగర్: ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



అల్లాపూర్: మేడే వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సబీహాబేగం



కేపీహెచ్‌బీ కాలనీ: జీహెచ్ఎంసీ కార్యాలయంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్న జడ్సీ అపూర్వ చౌహాన్

# ఐక్యతకు నిదర్శనం.. మేడే

**కూకట్‌పల్లి, మే 1(ఆంధ్రజ్యోతి):** కార్మికుల ఐక్యతకు నిదర్శనం మేడే అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మేడేను పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీనిచ్చారు.

**కేపీహెచ్‌బీకాలనీ:** తానూ ఒకప్పుడు కార్మికుడినేనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. రమ్యాగ్రౌండ్ వద్ద ఉన్న కేపీహెచ్‌బీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అధ్యక్షుడు సాంబశివరావు, శ్రీకాంత్, ప్రకాశ్, ముర్తుజా, వెంకటేశ్వరరావు, వేగానందం, సలీం, ప్రసాద్, ఏడుకొండలు, రంజిత్, భాస్కర్, శ్రీను, నరేశ్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో గౌరవాధ్యక్షుడు శ్రీరాములు, అధ్యక్షుడు వెంకటయ్య, సోమేశ్, సర్వేశ్వర్, బాలు,యుగేందర్, రామారావు పాల్గొన్నారు.
- జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మేడే వేడుకల్లో జడ్సీ అపూర్వచౌహాన్ పాల్గొన్నారు. మహంకాళి సూరి, బాబురావు, రవిరాజా, రుబేన్, శివం, సత్యనారాయణ ఉన్నారు.

### ఘనంగా కార్మిక దినోత్సవం

**బాలానగర్:** మేడేను పురస్కరించుకుని బాలానగర్ పారిశ్రామిక వాడలోని 22 ప్రాంతాల్లో సీఐటీయూ నాయకులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయక కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, నాయకులు మలేశ్, యాదవరెడ్డి, వెంకటనర్సయ్య, శ్రీధర్, సబియా, అనిత, చైతన్య, మంజుల, సుమలత, సురేశ్, శ్రీనివాస్, వినోద్, సారయ్య, శివాజీ, వెంకట్ పాల్గొన్నారు.

- బాలానగర్‌లోని హెచ్ఏఎల్‌లో గురువారం నిర్వహించిన మేడే వేడుకల్లో వర్కర్స్ యూనియన్ సలహాదారులు ఎస్‌వీ శాస్త్రి జెండా ఆవిష్కరించారు. హెచ్ఏడబ్ల్యూ యూనియన్ అధ్యక్షుడు వెంకటాద్రి, గౌరవ అధ్యక్షుడు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, కర్క నాగరాజు, చందర్‌రావు నాయక్ పాల్గొన్నారు.

**అల్లాపూర్:** అల్లాపూర్ డివిజన్‌లోని హరినగర్ ఆటోస్టాండ్, పర్వత్ నగర్ కమ్యూనిటీహాల్ వద్ద స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మేడే కార్యక్రమంలో కార్పొరేటర్ సబీహా బేగం పాల్గొన్నారు. స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్, జాహెద్ షరీఫ్‌బాబా, టీఆర్ఎస్ రాజు, రాముయాదవ్, హరినగర్ ఎస్బీఐ రమేశ్, ప్రేమ్‌కుమార్, బైండ్ల యాదయ్య, చంటి, రమేశ్, యాది, విజయ్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

- మూసాపేట్ డివిజన్ మోతీనగర్ కూడలిలో జనసేన పార్టీ నేత దుట్ట ప్రేమకుమార్ ఆధ్వర్యంలో గురువారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ కూకట్‌పల్లి నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పాల్గొని జీహెచ్ఎంసీ, విద్యుత్, ఆర్టీసీ, పోస్టల్ శాఖ, జలమండలి ఉద్యోగులను సన్మానించారు, రోజువారీ కూలీలకు, అసంఘటిత కార్మికులకు పండ్లు పంచి పెట్టారు.

## పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసా

● ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, మే 1(ఆంధ్రజ్యోతి): పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తోందని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బాచుపల్లి ప్రాంతానికి చెందిన పాపిరెడ్డి ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న ఎమ్మెల్యే అతడి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.75 లక్షలు మంజూరు చేయించారు. జీడిమెట్ల డివిజన్ దండ మూడి ఎన్‌క్లేవ్‌లోని తన కార్యాలయంలో గురువారం పాపిరెడ్డి కుటుంబసభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీని ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

గాజులరామారం, మే 1(ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలు వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారావు అన్నారు. గాజులరామారం డివిజన్ ఉమాదేవి నగర్‌లోని లలితా ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. చుట్టు పక్కల బస్తీలు, కాలనీలకు చెందిన సుమారు 300 మంది వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్ మహేష్‌గౌడ్, లాల్‌మహ్మద్, గిరి, దండే సతీష్, డాక్టర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు

## అ'పూర్వ' సమ్మేళనం

పేట్‌బషీరాబాద్, మే 1(ఆంధ్రజ్యోతి): జీడిమెట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం గ్రామంలోని లైన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సరస్వతీపూజ, జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. విద్యార్థులంతా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 23 సంవత్సరాల తర్వాత అందరూ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, గోపాలకృష్ణ, యాదగిరి, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఇళ్లలోకి తిరిగి వస్తున్న మురుగు

కుత్బుల్లాపూర్, మే 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి లోని సంజీవయ్య నగర్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైంది. గతంలో అప్పటి జనాభా కు అనుగుణంగా వేసిన తక్కువ సైజు పైప్‌లైన్.. ప్రస్తుతం పెరిగిన జనాభాకు సరిపోవడంలేదని స్థానికులు చెప్తున్నారు. దీంతో రోజూ డ్రైనేజీ పైప్‌లైన్ నిండి మురుగునీరు ఇళ్లలోకి రివర్స్ వచ్చి వాటర్ ట్యాంకులు, వాష్ రూముల్లో చేరుతోందని కా లనీవాసులు తెలిపారు. గురువారం కూడా మురుగంతా ఇళ్లలోకి వెనక్కి తిరిగి చేరిందని, ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సంబంధిత విభాగం ఉన్నతాధికారులు స్పందించి, కాలనీలో పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎక్కువ సైజు గల పైప్‌లైన్ వేసి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



మ్యాన్‌హోల్ నుంచి లీకవుతున్న మురుగు



దుండిగల్‌లో కార్మిక జెండాను ఎగుర వేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కార్మికుల అడ్డా వద్ద ..



గండిమైసమ్మలో వేడుకల్లో పాల్గొన్న సీపీఐ నాయకులు ఆంజనేయులు, ఎల్లయ్య, భిక్షపతి, రవీంద్రగౌడ్





రంగారెడ్డినగర్‌లోని ఆల్‌మెలో ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వద్ద నినాదాలు చేస్తున్న కార్మిక సంఘం అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌గౌడ్

# ఘనంగా మేడే

- కార్మిక జెండాను ఎగురవేసిన నాయకులు
- కార్మికులు లేకుండా అభివృద్ధి లేదు: ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, మే 1(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం.. మేడేను ఘనంగా జరుపుకున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలతో పాటు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలోని జీడిమెట్ల పారిశ్రామికవాడలు, కూలీల అడ్డాల వద్ద కార్మిక సంఘాల జెండాను యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎగుర వేసి, మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. దుండిగల్ జరిగిన మేడే ఉత్సవాల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులు లేకుండా అభివృద్ధి శూన్యమని, దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.

● కార్మికుల ప్రాణత్యాగమే మేడే అని ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చింతల నాగరాజు అన్నారు. మేడే సందర్భంగా ఆయన జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సాయినార్ లేబొరేటరీస్, థర్మల్ కేబుల్స్, రాజ్‌క్లాసిక్ ఫుడ్స్ కంపెనీల్లో జెండాను ఎగుర వేశారు. స్వామి, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ నాగయ్య పాల్గొన్నారు.

● జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఏఆర్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, థెరపియో, నకోడా, రాశి ఎంటర్‌ప్రైజెస్, శ్రీనిధి, విజయశ్రీ, ఖాజీపల్లిలోని లీఫార్మా, కెరియర్ సిస్టమ్స్, ఆర్ అండ్ డి ఇంజనీరింగ్ తదితర కంపెనీల్లో కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ జెండాను ఎగురవేశారు. కార్మిక నాయకులు సాయిగౌడ్, సుభాష్, రాంబాబు, చరణ్, కార్మికులు పాల్గొన్నారు.



బాచుపల్లిలో వేడుకల్లో పాల్గొన్న సీఐటీయూ నేత చంద్రశేఖర్ తదితరులు



జీడిమెట్లలో.. కార్మిక నాయకుడు చింతల నాగరాజు తదితరులు



జెండాను ఎగుర వేసి కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న మదన్‌గౌడ్



కార్మికుల నుద్దేశించి మాట్లాడుతున్న కొంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బి. ప్రశాంత్‌గౌడ్



వేంకటేశ్వర ఎన్‌క్లేవ్ కాలనీలో పార్కు వద్ద పేరుకుపోయిన చెత్త

## పార్కుల వద్ద పేరుకుపోతున్న చెత్త

● దుర్వాసనతో వాకర్స్ అవస్థలు

పేట్‌బషీరాబాద్, మే 1(ఆంధ్రజ్యోతి): పార్కుల వద్ద చెత్త పేరుకపోయి దుర్వాసన వెదజల్లుతోంది. జీడిమెట్ల డివిజన్‌లోని ఎన్‌సీఎల్ గంగాఎన్‌క్లేవ్ కాలనీ, వేంకటేశ్వర ఎన్‌క్లేవ్ కాలనీల్లోని పార్కుల వద్ద చెత్త రోజుల తరబడి పేరుకుపోతోంది. స్వచ్ఛమైన గాలి కోసమని పార్కుకు వాకింగ్ వస్తే భరింపలేని దుర్వాసన వస్తోందని, దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో పార్కుల్లో వాకింగ్ చేయలేకపోతున్నామని వాకర్స్ వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విభాగం ఉన్నతాధికారులు పార్కుల వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



ఎన్‌సీఎల్ గంగాఎన్‌క్లేవ్ కాలనీ వద్ద పేరుకుపోయిన చెత్త

## 'రాజీవ్ యువ వికాసం' ధ్రువపత్రాలను వార్డు ఆఫీసుల్లో అందజేయాలి: డీసీ

కుత్బుల్లాపూర్, మే 1 (ఆంధ్రజ్యోతి) : రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కు దరఖాస్తు చేసుకున్న వారు పూర్తి వివరాలను వార్డు ఆఫీసుల్లో అందజేయాలని కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నర్సింహ తెలిపారు. ఈ పథకానికి చాలా మంది దరఖాస్తు చేసుకున్నారని, దానికి సంబంధించిన రసీదులతో పాటు సంబంధిత ధ్రువ పత్రాలతో కూడిన ఫారాలను వెంటనే వార్డు కార్యాలయంలో అందించాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం ఉం టుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 'ఆ అనుమతులను రద్దు చేయండి'

నిజాంపేట్, మే 1 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలోని రేణుకా ఎల్లమ్మ కాలనీలో 40 ఫీట్ల అప్రోచ్ రోడ్డు లేకపోయినా రైజ్‌హరిజోన్ కన్‌స్ట్రక్షన్‌కు అనుమతులు ఇచ్చారని, ఈ విషయంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత ఆకుల సతీష్ బృందం నిజాం పేట్ కార్పొరేషన్ అధికారులను కోరారు. ఎల్లమ్మ కాలనీలో సదరు కన్‌స్ట్రక్షన్ సంస్థ చేపడుతున్న నిర్మాణ ప్రాంతంలో 30 ఫీట్ల రోడ్డు ఉండగా, 40 అడుగుల రోడ్డుకు అనుమతులు పొందారని, ఆ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వారు అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

## శ్రీనివాస్‌నగర్‌లో తాగునీరు కలుషితం

కుత్బుల్లాపూర్, మే 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ శ్రీనివాస్‌నగర్‌లో తాగునీరు కలుషితమవుతోందని కాలనీవాసులు తెలిపారు. నీటిని విడుదల చేసినప్పుడల్లా కాలనీలోని ఇంటి నెంబర్ 8-10311 సమీపంలోని తాగునీటి వాల్వ్ వద్ద లీకవుతోంది. ఆ నీరు వాల్వ్ వద్ద నిల్వ ఉండటంతో సరఫరా నిలిచాక మురుగు పైపుల్లోకి వెళ్లి తాగునీరు కలుషితమవుతోందని కాలనీవాసులు పేర్కొన్నా రు. అదే విధంగా నీరంతా వృథాగా పోతున్నదని చెప్పారు. సంబంధిత అధికారులు మరమ్మతులు చేయించి నీటి లీకేజీతో పాటు కలుషిత జలాల సరఫరాను అరికట్టాలని కోరుతున్నారు.



వాల్వ్ వద్ద లీకవుతున్న తాగునీరు



సూరారం చౌరస్తాలో అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

# సిగ్నల్ ఉన్నా.. బేఖాతర్

● నిబంధనలు పాటించని వాహనదారులు ● సూరారం చౌరస్తాలో నిత్యం ప్రమాదాలు

షాపూర్‌నగర్, మే 1(ఆంధ్రజ్యోతి): సూరారం చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ ఉన్నా.. వాహనదారులు నిబంధనలు పాటించకుండా అడ్డం దిడ్డంగా ప్రయాణిస్తుండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఇక్కడ ట్రాఫిక్ పోలీస్ ఉండేవారు. అయితే, సిగ్నల్ ఏర్పాటు చేసిన తర్వాత పోలీసులు ఉండకపోవడంతో వాహనదారులు సిగ్నల్స్‌ను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వెళ్తున్నారు. దీంతో పాదచారులు, ఇతర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇదే చౌరస్తాలో సూరారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఉండటంతో కార్యాలయానికి వచ్చే క్రయవిక్రమదారులు తమ వాహనాలను ఈ చౌరస్తాకు రెండువైపులా పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చేవారి వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## షాపూర్‌నగర్‌లో వృద్ధుడి మృతి

జీడిమెట్ల, మే1 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ బ్రిడ్జి వద్ద మృతి ఉన్న ఓ వృద్ధుడి శవాన్ని జీడిమెట్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... మృతుడి పేరు నారాయణ(70). స్థానికంగా పెయింటింగ్ పని చేయడంతో పాటు ప్రియదర్శిని టిఫిన్ సెంటర్ వద్ద భిక్షాటన చేస్తుంటాడు. ఇలా ఉండగా, గురువారం ఉదయం షాపూర్‌నగర్ బ్రిడ్జి వద్ద నారాయణ చనిపోయి ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఇతడి సంబంధీకులు ఎవరైనేఉంటే జీడిమెట్ల పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



నారాయణ మృతదేహం

## 'పది'లో యూనిక్ హైస్కూల్ ప్రభంజనం

కుత్బుల్లాపూర్, మే 1(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని సూర్యానగర్‌లోని యూనిక్ హైస్కూల్ పదో తరగతి ఫలితాల్లో విజయదుందుభీ మోగించింది. మొత్తం 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వీరిలో కె.రిషిక 588, సాగర్ కుమార్ 586, నాగసత్యలక్ష్మి దుర్గాపూజ 581 మార్కులు సాధించారు. 43 మంది విద్యార్థులకు 500 నుంచి 550 మార్కులు వచ్చాయి. 98 మందికి 500 మార్కులకు పైగా వచ్చాయి. 99 శాతం ఉత్తీర్ణత సాధించి యూనిక్ హైస్కూల్ విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారు. పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ శివయ్య, ప్రిన్సిపాల్ నాగభూషణం అభినందించారు. విద్యార్థుల శ్రమ, అధ్యాపకుల కృషి ఫలితంగానే మంచి ఫలితాలను సాధించారని కరస్పాండెంట్ శివయ్య హర్షం వ్యక్తం చేశారు.



రిషిక (588)



సాగర్ కుమార్ (586)



దుర్గాపూజ (581)



వీధి వ్యాపారుల రుణ పథకం గురించి చర్చిస్తున్న ఉప కమిషనర్, ఏఎంహెచ్ఓ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

## వీధి వ్యాపారులు రుణపథకాన్ని వినియోగించుకోవాలి

### కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

**హైదర్‌నగర్, మే1 (ఆంధ్రజ్యోతి):** హైదర్‌నగర్ డివిజన్ కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో వీధి వ్యాపారులకు చిన్న రుణాలు అందించే పీఎం సేవా నిధి పథకం అమలులో భాగంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు గురువారం డిప్యూటీ కమిషనర్, ఏఎంహెచ్ఓ, పీఎం, సీఓ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, స్ట్రీట్ వెండర్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వీధి వ్యాపారులకు చిన్నరుణాలు అందించే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకంలో రూ.10వేల వరకు రుణాలు పొందవచ్చన్నారు. ఈ పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఎలాంటి భద్రత లేకుండా రుణాలు అందుతాయని రుణాలకు 7శాతం వడ్డీ వర్తిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్కిల్ 24 ఉప కమిషనర్ గంగాధర్, ఏఎంహెచ్ శ్రీనివాస్, పీఎం రాజశేఖర్, సీఓ ముస్తాఫా, మచేంద్ర, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ముత్తుయాదవ్, స్ట్రీట్ వెండర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎర్లీబర్డ్ పథకానికి మంచి స్పందన : ఉప కమిషనర్

**గచ్చిబౌలి, మే1 (ఆంధ్రజ్యోతి):** జీహెచ్ఎంసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ప్రభుత్వం ప్రకటించిన ఎర్లీబర్డ్ పథకానికి మంచి స్పందన వచ్చిందని శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. ఏప్రిల్ 30 లోగా రూ.126 కోట్లు వసూళ్లు చేసినట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరంలో కేవలం రూ.109 కోట్లు వసూళ్లు చేయగా ఈసారి దానిని అధిగమించి అధికంగా మరో రూ.16 కోట్లు వసూళ్లు చేయడం జరిగిందన్నారు. తమ సిబ్బంది చాలా కష్టపడ్డారని ఈ సందర్భంగా సిబ్బంది బిల్‌కలెక్టర్లు, టాక్స్ ఇనిస్పెక్టర్లను అభినందించారు. ఆర్థిక సంవత్సరంలో ఉన్న ఆస్తి పన్నులు ఏప్రిల్ 30 లోగా చెల్లించిన వారికి 5 శాతం రాయితీ ప్రకటించింది. అందులో భాగంగా జీహెచ్ఎంసీ కమిషనర్ శేరిలింగంపల్లి సర్కిల్‌లో ఏప్రిల్ 30 లోగా రూ.133 కోట్ల ఆస్తి పన్నులు వసూళ్లు చేయాలని టార్గెట్ ఇచ్చారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ ప్రభాకర్, అధ్యాపకులు

## 'పది' ఫలితాల్లో బ్లూమింగ్ డేల్స్ విద్యార్థుల ప్రభంజనం

**మియాపూర్, మే1 (ఆంధ్రజ్యోతి):** పదోతరగతి ఫలితాల్లో బ్లూమింగ్ డేల్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 600 మార్కులకు గాను హాసిని 564, సియోనచంద్ర 559, ఎం.నందిని 558 మార్కులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ ప్రభాకర్ తెలిపారు. 550 ఆపై మార్కులు ఏడుగురు, 540కిపై 11మంది. 500ఆపై 32మంది విద్యార్థులు సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులతో కలిసి ఆయన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




లింగంపల్లి బస్‌స్టాండ్ వద్ద గల పుష్పక్ బస్సు

## లింగంపల్లి నుండి ఎయిర్‌పోర్టుకు బస్సులు

**ఖైల్‌కాలనీ, మే1 (ఆంధ్రజ్యోతి):** విదేశాలు, ఇతర రాష్ట్రాలకు విమానంలో వెళ్లే ప్రయాణికుల కోసం శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు టీఎస్ ఆర్టీసీ బస్ ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ పుష్పక్ ఏసీ బస్సులను నడుపుతోంది. ఈ బస్సులు లింగంపల్లి ప్రధాన బస్టాండ్ నుండి ప్రతీ రోజు ఉదయం 5.45 నుండి రాత్రి 10.30 వరకు ఉంటాయి. పుష్పక్ బస్సుల రాకపోకల వేళలు.




సమయం తెలుపుతూ ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్

**లింగంపల్లి బస్టాండ్‌నుండి..**

తెల్లవారుజామున 5.45 ఉదయం - 6.35, 7.25, 8.15, 9.05, 9.55, 10.45, 11.35.
మధ్యాహ్నం - 14.55, 15.45, సాయంత్రం - 16.35, 17.25, 18.15.
రాత్రి - 19.05, 19.55, 2045.

**విమానాశ్రయం నుండి లింగంపల్లికి వచ్చే బస్సుల వేళలు**

ఉదయం - 7.30, 8.20, 9.10, 10.00, 10.50, 11.40.
మధ్యాహ్నం - 12.30, 13.20., సాయంత్రం - 16.40, 17.30, 18.20
రాత్రి - 20.00, 20.50, 21.40, 22.30.

## ఈస్ట్‌సాయినగర్‌లో రోడ్ల పరిశీలన

**హైదర్‌నగర్, మే1 (ఆంధ్రజ్యోతి):** ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయినగర్‌లో రోడ్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకురావడంతో గురువారం ఆయన కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయని సీసీరోడ్లు నిర్మించాల్సి ఉందని, త్వరలోనే పనులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్‌అలీ, రాజారెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

## బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు

**హైదర్‌నగర్, మే1 (ఆంధ్రజ్యోతి):** హైదర్‌నగర్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎంఏ ఖదీర్, ఖలీమ్, భాయ్, ఆసీఫ్, బాబాఖలీం, షాజీర్, యాసిన్ అహ్మద్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు విసిగిపోయారని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వసనీయత కోల్పోయిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు పాల్గొన్నారు.

# నెలలు గడిచినా.. ఏదీ పురోగతి..!

- పూర్తికాని ట్రిపుల్ ఐటీ సర్కిల్ రోడ్డు విస్తరణ
- గుంతలు తవ్వి రోడ్లపైనే మట్టికుప్పలు
- ట్రాఫిక్ సమస్యతో వాహన దారుల ఇక్కట్లు

**రాయదుర్గం, మే1 (ఆంధ్రజ్యోతి):** గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ సర్కిల్‌లో అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డు విస్తరణ పనులతో ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోయాయి. అధికారుల సమన్వయ లోపంతో పనుల్లో జాప్యం అవుతుండగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విస్తరణ కోసం రోడ్డును తవ్వి ఆరు నెలలు గడుస్తున్నా పురోగతి మాత్రం అతీగతీ లేదు. ముఖ్యంగా డీఎల్ఎఫ్ నుంచి ట్రిపుల్‌ఐటీ సర్కిల్ మీదుగా నానక్‌రామ్‌గూడ ఐటీ జోన్ వైపు వచ్చే వాహనాలకు తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. రోడ్డు విస్తరణ పనులు చేపట్టకముందు వాహన దారులు బీటీ రోడ్డు పక్కనున్న మట్టిరోడ్డుపై వెళ్లే వారు. పనుల మూలంగా ఆ ప్రాంతంలో మట్టిని తవ్వి వదిలేయడంతో రోడ్డు పక్కన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అటునుంచి వెళ్లే వీలు లేకుండా పోయింది. దీంతో రోడ్డు ఇరుకుగా మారింది. ఈ ఇరుకిరుకు బీటీ రోడ్డు పైనుంచే వాహన దారులు వెళ్లాల్సి వస్తోంది. పనులను త్వరగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి అనేకమార్లు స్థానికులు మొరపెట్టుకున్నా వారు స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

**అధికారుల సమన్వయలోపంతో పనుల్లో జాప్యం**

ట్రిపుల్ ఐటీ సర్కిల్‌లో పాత రోడ్డుకు ఆనుకొని ఒక మీటరు దూరంలోనే సర్కిల్‌కు నాలుగు వైపులా విద్యుత్ స్తంభాలున్నాయి. రోడ్డును విస్తరిస్తే స్తంభాలు రోడ్డు మధ్యలోకి వస్తాయనే విషయం అధికారులకు తెలుసు. అయితే రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసే సమయంలోనే జీహెచ్ఎంసీ రోడ్ల నిర్మాణపు విభాగం విద్యుత్ అధికారులతో చర్చించి పనులు చేపడితే ఈ సమస్య తలెత్తేది కాదు. అలా కాకుండా స్తంభాలను తొలగించకముందే రోడ్డు విస్తరణ కోసం రోడ్డు పక్కన తవ్వకాలు చేపట్టారు. మట్టి తవ్వి రోడ్డు నిర్మాణం కోసం సిద్ధం చేశారు. అయితే అదే సమయంలో స్తంభాలను తొలగించడంలో విద్యుత్‌శాఖ అధికారులనుంచి జాప్యం జరుగుతోంది. విద్యుత్ స్తంభాలు తొలగిస్తేనేగాని రోడ్డు విస్తరణ సాధ్యపడదు. ఉన్నతాధికారులు అధికారులను సమన్వయం చేసి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



డీఎల్ఎఫ్ రోడ్డులో అసంపూర్తిగా మిగిలిన రోడ్డు విస్తరణ పనులు



**తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం**

ప్రతీరోజు ఉదయం 9గంటలకు డీఎల్ఎఫ్ రోడ్డుమీదుగా నానక్‌రాంగూడ మీదుగా ఐటీ జోన్‌కు వెళ్తాం. రోడ్డు విస్తరణ పేరుతో నెలల తరబడి రోడ్డును తవ్వి వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గతంలో కంటే సమస్య ఎక్కువయింది.

\- చైతన్య, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

**పనులను త్వరగా పూర్తిచేయాలి**

విప్రో సర్కిల్‌లో రోడ్డు తవ్వక ముందు మట్టిరోడ్డుపై వెళ్లేవాళ్లం. ఇప్పుడు రోడ్డును తవ్వి వదిలేయడంతో గతంలో కంటే ట్రాఫిక్ సమస్య పెరిగిపోయింది. పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తిచేయాలి. ఆఫీసులకు వెళ్లి వచ్చే సమయంలో ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

\- రమేష్‌గౌడ్, మధురానగర్

# ఏడుగురు దొంగల ముఠా అరెస్ట్

భారీ భవనాల నిర్మాణాల వద్ద దొంగతనాలే వారి టార్గెట్ ● రూ.7లక్షల విలువ చేసే సామగ్రి ఆటో స్వాధీనం



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌కుమార్



పోలీసులు స్వాధీనం చేస్తున్న సెంట్రింగ్ సామగ్రి, ఆటో

**మియాపూర్, మే1 (ఆంధ్రజ్యోతి):** భారీ భవనాల నిర్మాణాల వద్ద విలువైన సామగ్రి దొంగతనం చేస్తున్న ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి, వారి వద్ద రూ.7లక్షల విలువ చేసే అల్యూమినియం సెంట్రింగ్ సామగ్రి, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్‌కుమార్ వివరాలు వెల్లడించారు. సైదాబాద్‌లోని సింగరేణి కాలనీకి చెందిన మూడవ పద్మ (35), బిల్లావత్ లక్ష్మి(40), నేనావత్ అమృత(25) సుభావత్ సునీత (28), అనిత(22) చందర్(26) వీరందరు ముఠాగా ఏర్పడి భారీ భవన నిర్మాణ సముదాయాల వద్ద విలువైన వస్తువులు సెంట్రింగ్ సామగ్రిని రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో మియాపూర్‌లోని ఓ భారీ నిర్మాణ సంస్థ గతనెల 19న అర్ధరాత్రి సెంట్రింగ్ దొంగతనాలకు పాల్పడ్డారని, అక్కడ నిర్మాణ యజమాని మరుసటి రోజు ఉదయం భవనం వద్దకు వెళ్లి చూడగా సామగ్రి కనిపించలేదు. దీంతో 20వ తేదీన మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా మహిళలు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. దీంతో పద్మ, విజయ, లక్ష్మి, అమృత, సునీత, ఆటో డ్రైవర్ చందర్‌ను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన దొంగతనాలను అంగీకరించారు. దీంతో వారి వద్ద నుంచి సామగ్రి, దొంగతనాలకు ఉపయోగిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకుని ఏడుగురు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## చెరువులను సుందరీకరిస్తున్నాం: ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**మియాపూర్, మే1 (ఆంధ్రజ్యోతి):** మన భవిష్యత్ తరాలకు ఆస్తులు కాదు.. మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు సుందరీకరణ పనులను హైడ్రా అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకమైన వాతావరణం అందిస్తామని తెలిపారు. స్వచ్ఛమైన వర్షపు జల సిరులతో చెరువులను కళకళలాడేలా చేస్తామన్నారు. సీఎస్ఆర్ నిధులో చెరువులను సుందరీకరిస్తున్నామని వివరించారు. మియాపూర్‌లోని చెరువులకు దిశదశ మారిందని, ఎన్నో ఏళ్ల సమస్య నేటితో తీరుతుందన్నారు. స్థానికులు కూడా చెరువుల పరిరక్షణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హైడ్రా డీఈలు నాగరాజు, మోహన్, టెక్నికల్ కన్సల్టెన్సీ యూనిస్, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, హైడ్రా అధికారులు

## మానసిక సమస్యతో బాధపడుతున్న యువతి ఆత్మహత్య

**మియాపూర్, మే1(ఆంధ్రజ్యోతి):** మానసిక సమస్యతో బాధపడుతున్న ఓ యువతి అధిక మోతాదులో టాబ్లెట్స్ వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మియాపూర్ దీప్తిశ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న విజయలక్ష్మి ఇద్దరు కూతుర్లతో కలిసి బీడీఎల్‌లో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తోంది. సంవత్సరంనుంచి రెండవ కూతురు వైశాలి (27) మానసిక పరిస్థితి సరిగ్గా లేక బాధపడుతుంది. ఈ క్రమంలో రోజు మాదిరిగానే విజయలక్ష్మి బుధవారం ఉద్యోగానికి వెళ్లి సాయంత్రం 6గంటలకు తిరిగి వచ్చింది. ఇంటి తలుపులు లాక్ చేసి ఉండటంతో వైశాలిని ఎంత పిలిచినా తలుపు తీయకపోవడంతో ఆమె దగ్గరున్న మరో తాళంతో తెరిచి లోపలికి వెళ్లి చూడగా బేడ్‌రూంలో వైశాలి అపస్మారక స్థితిలో పడివుంది. దగ్గరలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరీక్షించి మృతిచెందినట్లు తెలిపారు. కాగా కొంతకాలంగా వైశాలి మానసిక పరిస్థితి సరిగ్గా లేక ఇబ్బంది పడుతోంది. ఆమె అధిక మోతాదులో టాబ్లెట్లు వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. 'అమ్మ, అక్క నన్ను క్షమించండి.. నా మానసిక పరిస్థితి సరిగ్గా లేక మీకు ఎలాంటి సాయం చేయలేక పోతున్నాను.. అనుకున్నది సాధించలేక పోతున్నాను' అని సూసైడ్ నోట్‌రాసి ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు తెలిపారు.



లవకుశుల ఉత్సవాలకు రావాలని కార్పొరేటర్‌ను ఆహ్వానిస్తున్న అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్రం ప్రతినిధులు

## అయోధ్యకు ఆహ్వానం

**ఫతేనగర్, మే 1(ఆంధ్రజ్యోతి):** అయోధ్యలో జూన్ 1 నుంచి 10 వరకు నిర్వహించే వేడుకలకు రావాలని అయోధ్య రామజన్మ భూమి తీర్థ క్షేత్రం ప్రతినిధులు కార్పొరేటర్ సతీశ్‌గౌడ్‌కు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. అయోధ్యా రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ మహత్ నృత్య గోపాల్ దాస్‌జీ మహారాజ్ జన్మదినోత్సవం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రామనామజపం, వేద పారాయణ, రక్షాబంధం, వాస్తురాక్షభన హోమం, సహస్రమోదక హోమం, గోపూజ, రాముల వారి శోభాయాత్ర, సీతారాముల కల్యాణోత్సవం, సరియూఘాట్ వద్ద మహాభిషేకం, మహాసామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమాలు ఉంటాయని ప్రతినిధులు కార్పొరేటర్‌కు వివరించారు.

# కార్మికులు సంతోషంగా ఉంటేనే సమాజాభివృద్ధి

ఘనంగా మేడే వేడుకలు ● కార్మిక జెండాలను ఆవిష్కరించి మాట్లాడిన పలువురు నాయకులు



గచ్చిబౌలిలో కార్మికులను సన్మానించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్ యాదవ్



రాయదుర్గం వైకుంఠ మహాప్రస్థానంలో కార్మికులను సన్మానిస్తున్న కొమిరిశెట్టి సాయిబాబా



ఆల్విన్‌కాలనీలో పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్




కూకట్‌పల్లి మండల కార్యాలయంలో మేడే వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్మికులు

**గచ్చిబౌలి, మే1 (ఆంధ్రజ్యోతి):** గచ్చిబౌలిచౌరస్తాలో ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా జరిగింది. జీహెచ్ఎంసీ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పారిశుధ్య కార్మికులను సన్మానించారు. అంతకుముందు కార్మిక జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ, కార్మికులు సంతోషంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, పారిశుధ్య సూపర్‌వైజర్లు, కార్మికులు, బీజేపీ నాయకులు ఎల్లేశ్, పలువురు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లి నియోజకవర్గంలో..

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సీపీఐ ఆధ్వర్యంలో ఇజ్జద్‌నగర్, ఖానామెట్, కొండాపూర్ తదితర ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇజ్జత్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలు దేరి ఆయా ప్రాంతాల్లో ఉన్న ఆటోస్టాండ్‌లల్లో జెండాలను ఆవిష్కరించారు. డివిజన్ పరిధిలోని నేతాజీనగర్‌లో రామకృష్ణ, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు బేరి రాంచందర్ యాదవ్ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు.



చందానగర్ సబ్‌స్టేషన్ ఆవరణలో జెండాను ఎగురవేసి నివాళులు అర్పిస్తున్న కార్మికులు

### కార్మికులకు సన్మానం

**రాయదుర్గం:** రాయదుర్గంలోని వైకుంఠ మహాప్రస్థానంలో పనిచేస్తున్న కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా వారిని శాలువాలతో సన్మానించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో మహాప్రస్థానం మేనేజర్ రాజ్‌కుమార్, సిబ్బంది, డివిజన్ నాయకులు అంజమ్మ, దార్గుపల్లి నరేష్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సీఐటీయూ ఆధ్వర్యంలో..

సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారం గచ్చిబౌలిలో నిర్వహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి సర్కిల్‌లో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు సాంబశివరావు, కొంగర కృష్ణ, అనిల్, రవీందర్, విజయ్‌కుమార్ ఎస్వీకే సిబ్బంది పాల్గొన్నారు.

### ఆల్విన్‌కాలనీలో...

**హైదర్‌నగర్:** ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, వివేకానందనగర్ డివిజన్‌లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులతో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లి మండలం సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

### మదీనగూడలో...

**మియాపూర్:** గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మదీనగూడలోని ద్వారానగర్‌లో మేడే ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గొట్టిముక్కల పాండురంగారావు, తెలంగాణ సినిమా రచయితల సంఘం అధ్యక్షుడు పులి అమృత్, రంగారెడ్డిజిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్, సీపీఎం నాయకులు శోభన్, కృష్ణ పాల్గొన్నారు.

### రెపరెపలాడిన ఎర్ర జెండాలు

**ఖైల్‌కాలనీ:** పారిశ్రామికవాడగా గుర్తింపు పొందిన బెల్ పరిశ్రమ ప్రాంగణంలో కార్మికులు వేడుకలను జరుపుకున్నారు. ప్రధాన కూడళ్ల, అన్ని కార్మిక సంఘాల కార్యాలయాల్లో జెండాలను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. పరిశ్రమ ఎదుట గల గాంధీ విగ్రహం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు.

### చందానగర్‌లో..

చందానగర్ సబ్‌స్టేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, జీహెచ్ఎంసీ వర్కర్స్ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జగదీష్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కొంగరి కృష్ణ, నాయకులు శోభన్ పాల్గొని సీఐటీయూ జెండాను ఎగురవేశారు. చందానగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట గ్రేటర్ జీహెచ్ఎంసీ జేఏసీ చైర్మన్ తిప్పర్తి మహేష్ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము పరమేష్, నాయకులు నాగేశప్ప, గురుచరణ్, డేవిడ్ పాల్గొన్నారు.



మదీనగూడ ద్వారానగర్‌లో గొట్టిముక్కల పాండురంగారావు, తదితరులు